RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 24 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 17 గురువారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## శ్రీ చైతన్య విద్యార్థులు

## ఐ.ఎన్.టి.ఎస్.ఓ.లో ఉత్తమ ప్రతిభ

- అన్ని రకాల పోటీ పరీక్షల్లోనూ శ్రీ చైతన్య విద్యార్థులే ముందుంటారు...ఏ.జీ.ఎం. సతీష్
- 218 మంది పరీక్షలో పాల్గొనగా 189 మంది ప్రతిభ కనబరిచిన విద్యార్థులు
- పాఠశాల ప్రిన్సిపల్, అధికారులు విద్యార్థులను అభినందించిన సభ



వనస్థలిపురం / నగరనిజం :ఐ.ఎన్.టి.ఎస్.ఓ. లెవెల్–2 పరీక్షలో శ్రీ చైతన్య వనస్థలిపురం బ్రాంచ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పరీక్షలో నాలుగవ తరగతి విద్యార్థి మహమ్మద్ ఇనయా, ఏడవ తరగతి విద్యార్థి మహమ్మద్ జాయిద్ మొదటి బహుమతిని గెలుచుకున్నారు.వారికి ట్యాబ్లెట్లను ఏ.జీ.ఎం. సతీష్ స్వహస్తాల మీదుగా బహుకరించారు. ఇతర ఫలితాల్లో రెండవ బహుమతికి ఇద్దరు, మూడవ బహుమతికి ముగ్గురు, నాలుగవ బహుమతికి ముగ్గురు, ఐదవ బహుమతికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. మొత్తం 218 మంది పరీక్షలో పాల్గొనగా, 189 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. ఈ విజయం సందర్భంగా ఏ.జీ.ఎం. సతీష్ విద్యార్థులను అభినందిస్తూ, అన్ని రకాల పోటీ పరీక్షల్లోనూ శ్రీ చైతన్య విద్యార్థులే ముందుంటారని ప్రశంసించారు. విద్యార్థులు తమ ప్రతిభతో మిగతా వారికి మార్గదర్శకులవుతున్నారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు.ఈ విజయోత్సవ సభలో ఆర్.ఐ. వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్లు జితేందర్, కామేశ్వరి, డీన్ మహేష్, ఏ.ఓ. మల్లేష్, సి.బ్యాచ్ ఇన్చార్జ్ రమేష్, ప్రైమరీ ఇన్చార్జ్ స్రవంతి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ దుర్గా, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటినుండి

## శ్రీవీరభద్రేశ్వర జాతర మహోత్సవం





(నగరనిజం) : 16 నగర నిజం రిపోర్టర్ శ్రీను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని ఏప్రిల్ 17వ తేదీ గురువారం నుండి 22వ తేదీ మంగళవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు, కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప తెలిపారు,17వ తేదీ గురువారం ఉదయం 6:00గంటలకు ధ్వజారోహణం,శిఖరి పూజ,శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరుడికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన,బసవేశ్వరుడికి అభిషేకం, ఉదయం 11:00గంటలకు హీరేమఠం లడ్ గెరి బీదర్ పీఠాధిపతి శివచార్య గంగాధర స్వామి పాదపూజ,తీర్థప్రసాదాల వితరణ, రాత్రి 9:00 గంటల నుండి భజన కార్యక్రమం18వ తేది శుక్రవారం ఉదయం 5:00గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామికి మహారుద్రాభిషేకం,పూజాకార్యక్రమాలఅనంతరం పల్లకి సేవ, అగ్నిగుండం, మధ్యాహ్నం 3:00గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర కళ్యాణం,అనంతరం బిచ్కుంద మఠం పీఠాధిపతి సద్గురు సోమలింగ శివచార్య స్వామిచే తీర్థప్రసాదాల వితరణ,సాయంత్రం 6:00గంటల నుండి వీరభద్రేశ్వర దేవస్థానం నుండి బసవేశ్వర మందిరం వరకు రథోత్సవం,అనంతరం బీరప్ప పౌరాణిక నాటకం మొదటిభాగం ప్రదర్శన 19వ తేదీ శనివారం ఉదయం 8:00 గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర,మల్లిఖార్జున స్వామికి సహస్రబిల్వార్చన మరియు వీరంజనేయ పూజ సాయంత్రం 5:00గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 9:00 గంటల నుండి భజన కార్యక్రమం20వ తేదీ ఆదివారం ఉదయం 5:00గంటలకు శతనామవళి తో బిల్వార్చన భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన రాత్రి 9:00 గంటల నుండి బీరప్ప పౌరాణిక నాటకం రెండవభాగం ప్రదర్శన 21వ తేదీ సోమవారం ఉదయం 6:00 గంటలకు శ్రీవీరభద్రేశ్వర అభిషేకం,ఆకుల పూజ,దంపతుల పూజ,రాత్రి 9గంటలకు భజన కార్యక్రమం22వ తేదీ మంగళవారం శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి అభిషేకం, సాయంత్రం 6:00 గంటల నుండి తిరిగి బసవేశ్వర మందిరం నుండివీరభద్రేశ్వర దేవస్థానం కు రథోత్సవం చేరును.రాత్రి 9:00 గంటల నుండి బీరప్ప పౌరాణిక నాటకం మూడవభాగం ప్రదర్శన మరియు 24వ తేదీ బుధవారం రాత్రి 9:00 గంటల నుండి బీరప్ప పౌరాణిక నాటకం మిగిలిన భాగన్ని ప్రదర్శించబడును.

## ఎలాంటి నిబంధనలు పాటించని వెంచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన కొత్తగూడ కాంగ్రెస్ నాయకులు



కందుకూరు,ఏప్రిల్ 16 (నగరనిజం) : ఎలాంటి నిబంధనలు పాటించకుండా వెంచర్ యాజమాన్యం ప్లాట్లు చేసి అమాయక ప్రజలకు ప్రజలకు విక్రయిస్తున్నారని వీటికి అడ్డుకట్ట వేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కందుకూరు తహసిల్దార్ గోపాల్ కు బుధవారం తన కార్యాలయంలో కొత్తగూడ కాంగ్రెస్ నాయకులు బొక్క సంజీవ రెడ్డి,సౌడపు శేఖర్ గౌడ్,ఎండి.ఖదీర్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరు మండల కేంద్రానికి అనుకుని ఉన్న కందుకూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 797లో గత ప్రభుత్వ హాయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రైతు వేదికకు 38 గుంటల భూమిని ఇవ్వగా నేడు రైతు వేదికకు కార్యాలయం కొద్ది మేరకు మాత్రమే భూమి కలిగి ఉందని మిగతా భూమి ఆక్రమణకు గురైన విషయాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లామని వారు తెలిపారు కందుకూరు రెవెన్యూ కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీనివాసపురం వెంచర్ యాజమాన్యులునిబంధనలు పాటించకుండా ఫ్లాట్స్ చేసి అక్రమంగా అమ్ముతున్నారని వారు ఆరోపించారు.గత 40 సంవత్సరాల నుంచి నేదునూరు,జైత్వారం నుండి కొత్తగూడ మీదగా పిల్లి వాగులో నుంచి నీరు ఇబ్రహీంపట్నం చెరువులో కలుస్తుందని అధిక వర్షాలు కురిస్తే కందుకూరు మండల చెరువులు నిండి పిల్లి వాగు ద్వారా నీరు ఇబ్రహీంపట్నం చెరువులో కలుస్తుందని అట్టి వర్షపు నీరు రాచకలువలు పిల్ల కాలువల ద్వారా నీరు ప్రవహిస్తుందని అలాంటి ప్రయాణించే ఈ వాగును ప్రవేట్ వ్యక్తులు (శ్రీనివాస పురం వెంచర్)వాగును చదును చేయడం జరిగిందని వారు తెలిపారు.ఒక దగ్గర వాగు కాల్వలు ఉంటే ఇంకో పక్కన చూపించడం జరిగిందని తహసీల్దారుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నామని వారు తెలిపారు.అట్టి కాల్వలను యదావిధిగా తిరిగి తవ్వాలని,ఈ వెంచర్ లో ప్లాట్లను ప్రజలకు అమ్మి మోసగిస్తున్నారని,ఈ వెంచర్ లో ప్లాట్లు కొని మోసపోవద్దని తాము కోరుతున్నామని కొనుగోలు చేసే అమాయక ప్రజలకు తెలిపారు.రైతు వేదికకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని సైతం కబ్జా చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ ను కోరామని లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్ తుకారాం జన్మదిన వేడుకలు

(నగర నిజం ) ఏప్రిల్ 16 నగర నిజం రిపోర్టర్ శ్రీను రాయికోడ్ ఎంపీడీఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న తుకారాం జన్మదిన వేడుకలు ఎంపీడీఓ ఏం ఏం షరీఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన జన్మదిన శుభ సందర్భంగా కేక్ కట్ చేసి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్ వరప్రసాద్,ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు.


## నారాయణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నారాయణ

## సతీమణి ఇందిరా దేవి ఘనంగా జన్మదిన వేడుకలు

## మేనేజ్‌మెంట్ సర్వీస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం







పెద్దఅంబర్‌పేట్ / నగరనిజం: నారాయణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నారాయణ సతీమణి ఇందిరా దేవి జన్మదిన వేడుకలు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని కుంట్లూరు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందిరా దేవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నారాయణ విద్యాసంస్థల మేనేజ్‌మెంట్ సర్వీస్ ఆధ్వర్యంలో సుమారు 2000 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల దిల్‌సుఖ్ నగర్ జూన్ ఏరియా క్లస్టర్ నరేష్ మాట్లాడుతూ ...నారాయణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నారాయణ సతీమణి ఇందిరా దేవి జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆమె జన్మదిన వేడుకలను హంగు ఆర్భాటాలు లేకుండా తన జన్మదిన వేడుకల రోజు పదిమంది నిరుపేదల కడుపు నింపడమే తనకు ఆత్మ సంతృప్తి ఇస్తుందని ఇందిరా దేవి అభిప్రాయం అన్నారు. కుంట్లూరు కిచెన్ నుండి ఇందిరా దేవికి ఇన్స్పిరియా మేనేజ్మెంట్ తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు.ఈ సందర్భంగా వారి కార్యాలయంలో కేక్ కట్ చేసి ఇందిరాదేవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థ లో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం నిష్ణాతులుగా తీర్చిదిద్దిందన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్లూరు కిచెన్ ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డి, వెజిటేబుల్ ఇంచార్జ్ ప్రదీప్, విజిల్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ రంజిత్, కుంట్లూరు టీం వేర్ హౌస్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి శివయ్య,విజల్స్ డిపార్ట్మెంట్ రంజిత్, అకౌంటెంట్ పద్మ తదితరులు పాల్గొన్నారు.





## "లండన్ కిడ్స్" యూకే కాన్సెప్ట్

## ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం












హయత్ నగర్ / నగరనిజం : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బొమ్మల గుడి ఎల్లారెడ్డి కాలనీ రోడ్ నెంబర్ 7 లో ప్రిన్సిపల్ భార్గవి చిన్నమార్ నేతృత్వంలో లండన్ కిడ్స్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...చిన్నతనంలో నుంచే పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పడం అవసరం అని, మన పండుగల సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తూ వారి భవిష్యత్తు బంగారు బాటలో సాగేందుకు లండన్ కిడ్స్ స్కూల్ అవసరమని అభిప్రాయపడ్డారు. నిర్వాహకులను వారు అభినందించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ భార్గవి చిన్నమార్ మాట్లాడుతూ.... అపార అనుభవం గల సిబ్బందితో సరికొత్త ఆకర్షించే అధునాతనమైన ఆట వస్తువుల చే విద్యను అందుబాటు ఫీజుతో బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. చైల్డ్ ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంటల్ అని, మా సిబ్బంది మీ పిల్లలను ఒక కుటుంబ సభ్యుల లాగా చూసుకుంటుంది అన్నారు. ఎలాంటి అభద్రత సౌకర్యం లేకుండా సీసీ కెమెరా పర్యవేక్షణలో మీ పిల్లలకు విద్యను అందిస్తామని అన్నారు. మీ పిల్లల ఉన్నత భవిష్యత్తుకు ఈ మా స్కూల్ మంచి ప్లాట్ ఫామ్ అని అన్నారు. ఫీజులో మంచి రాయితీ కూడా నడుస్తుందని కావున అడ్మిషన్ల కొరకు త్వరపడండి అని సూచించారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఆసక్తి కలవారు. **8978221560 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాల్సిందిగా కోరారు.**ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, స్థానిక నాయకులు అరుణ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# భూ కబ్జా వ్యవహారంపై విచారణకు సిద్ధమా- కొలన్ బ్రదర్స్

- రామ్ రెడ్డి ఆధీనంలో ఉన్న భూమి వ్యవహారంపై బహిరంగ విచారణకు సిద్ధం కావాలని సవాల్
- తల్లిని పట్టించుకోని వ్యక్తికి తల్లిదండ్రుల ఆస్తి కావాలా అని రామ్ రెడ్డి పై కొలన్ బ్రదర్స్ ఆగ్రహం
- చిలికి చిలికి గాలి వానగా మారుతున్న కొలన్ బ్రదర్స్ భూ వ్యవహారం







రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొలను బ్రదర్స్ ఫ్యామిలీలో చెలరేగిన భూవివాదం చిలికి చిలికి గాలి వానగా మారుతోంది. భూ కబ్జా చేస్తున్నారంటూ తమపై తప్పుడు ఆరోపణలు చేసిన తమ సోదరుడు రామ్ రెడ్డి భూ కబ్జాకు పాల్పడుతున్నది ఎవరో బహిరంగ విచారణకు సిద్ధమా అనికొలన్ బ్రదర్స్ సవాల్ విసిరారు. రికార్డులో ఉన్నదానికంటే అదనంగా భూమిని రామ్ రెడ్డి తన ఆధీనంలో పెట్టుకున్నాడని కొలన్ బ్రదర్స్ అనంతరెడ్డి, వేమారెడ్డి, రమణారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో కొలన్ బ్రదర్స్ అనంతరెడ్డి,వేమా రెడ్డి,రమణారెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,నవీన్ రెడ్డి మీడియా తో మాట్లాడారు.శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు114,115,57,71 లో తమ తండ్రి దివంగత కొలన్ నరసింహారెడ్డి కి సుమారు 16.11 ఎకరాల భూమి ఉన్నట్లు వారు వివరించారు. అయితే తమ తండ్రికి మొత్తం ఆరుగురు కొడుకులు కాగా రెండవ కుమారుడైన కొలన్ గురువారెడ్డి గొల్లపల్లి వద్ద ఉన్న ఆస్తిని పంచుకోగా మిగతా ఐదుగురు కుమారులు శంషాబాద్ లోని 16.11 ఎకరాల భూమిని సమానంగా పంచుకోవడం జరిగిందని అనంతరెడ్డి, వేమారెడ్డి, రమణారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి (దివంగత కృష్ణారెడ్డి కుమారుడు), నవీన్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ మేరకు ఒక్కొక్కరికి 3.10 ఎకరాల చొప్పున భూమిని పంచుకోవడం జరిగిందన్నారు. మిగతా 14 గుంటల భూమిని ఆలయ నిర్మాణం కోసం కేటాయించడం జరిగిందన్నారు. అయితే తమ సోదరుడు కొలన్ రామ్ రెడ్డి వాటా ప్రకారం 3.10 ఎకరాలు తీసుకోవాల్సి ఉండగా ప్రస్తుతం అతను 3.15 ఎకరాలు పొజిషన్ లో ఉన్నాడని దీనిపై బహిరంగ విచారణకు సిద్ధమా అని కొలన్ బ్రదర్స్అనంతరెడ్డి,వేమా రెడ్డి,రమణారెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,నవీన్ రెడ్డి సవాల్ విసిరారు. అదేవిధంగా పంపకాల అనంతరం ఇంకా 27 గుంటల భూమి అదనంగా మిగిలిందని, అట్టి భూమి తన ఒక్కడికే సొంతమని రామ్ రెడ్డి వాదిస్తుండడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. కన్నతల్లిని పట్టించుకోని రామ్ రెడ్డి తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి కోసం గొడవకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. పంపకాల అనంతరం మిగిలిన 27 గుంటల భూమిని అన్నదమ్ములు అందరికీ సమానంగా పంచాలి తప్ప తన ఒక్కడికే ఆ భూమి సొంతమని రామ్ రెడ్డి వాదిస్తుండడం శోచనీయమన్నారు. పంపకాల ప్రకారం రాంరెడ్డి 3.10 ఎకరాల భూమిని కలిగి ఉండాలని కానీ అందుకు విరుద్ధంగా 3.15 ఎకరాల పొజిషన్ ఉన్నాడని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంపై రాంరెడ్డి బహిరంగ విచారణకు సిద్ధమా అని కొలన్ బ్రదర్స్ అనంతరెడ్డి, వేమారెడ్డి, రమణారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి సవాల్ విసిరారు. 2023 సంవత్సరంలో ఈ వ్యవహారంపై తమ సోదరుడు రామ్ రెడ్డి శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రామ్ రెడ్డి తో పాటు తమ అంగీకారంతో అప్పట్లో పోలీసులు రెవెన్యూ అధికారుల చేత భూ సర్వే చేయించారని, సర్వేలో 27 గుంటల భూమి అదనంగా రామ్ రెడ్డి ఆధీనంలో ఉన్నట్లు తేలిందని వారు వివరించారు. సర్వేలో 27 గుంటల భూమి అదనంగా ఉన్నట్లు తేలినప్పుడు మిగులు భూమిని వారసులు అందరికీ సమానంగా పంచాలి తప్ప ఆ భూమి తన ఒక్కడికే సొంతమని రామ్ రెడ్డి ఎలా చెబుతారని కొలన్ బ్రదర్స్ ప్రశ్నించారు. అధికారులు బహిరంగ విచారణ జరిపిస్తే రామ్ రెడ్డి ఆధీనంలో ఎంత భూమి ఉందో తేలుతుందన్నారు. 27 గుంటల మిగులు భూమి పై నరసింహారెడ్డి కుమారులుగా తమ అందరికీ సమాన హక్కు ఉంటుందని, ఆ భూమిని అందరికీ సమానంగా పంచేవరకు తమ పోరాటం కొనసాగుతుందని కొలన్ బ్రదర్స్ అనంతరెడ్డి, వేమారెడ్డి, రమణారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి ప్రకటించారు.

# దేవరకద్రలో పోషణా పక్షం కార్యక్రమం నిర్వహణ




ఏప్రిల్ 16, (నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో శ్రీనివాసరావు,వైద్యాధికారి శరత్ చంద్ర,డిస్టిక్ కో ఆర్డినేటర్ నరేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు,గుడ్డు, పాలు లాంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుంది.కావున గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోమన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పరాంకుశం, సూపర్వైజర్లు అరుణ,కమల,గీత కుమారి, వెంకటేశ్వరమ్మ,జ్యోతి,సుశీల మరియు గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడం అత్యంత బాధాకరం

- నిమ్మగూడెం కుమార్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి



మహేశ్వరం ఎప్రిల్ 16 (నగరనిజం) :ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషయమని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం శివగంగ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్ తండ్రి కీర్తిశేషులు కుమార్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బుధవారం ఉదయం మహేశ్వరం మండలం కేంద్రంలోని సుధీర్ గౌడ్ ఇంటికి చేరుకొని వారి తండ్రి కుమార్ గౌడ్ మృతదేహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రాగాడ సంతాపాన్ని తెలియజేశారు.ఇంటి పెద్దదిక్కుని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆమే విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, నిమ్మగూడెం శ్రీనివాస్ గౌడ్, మునగపాటి నవీన్, ఆదిల్ అలీ, సున్నం కృష్ణ. తదితరులు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించండి

- కందుకూర్ ఎంపీడీవో కు వినతిపత్రం అందించిన ఫీల్డ్ అసిస్టెంట్లు



మహేశ్వరం ఎప్రిల్ 16 (నగరనిజం) :ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కందుకూరు మండల్ ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షులు పంపగల యాదయ్య ప్రభుత్వాన్ని కోరారు. కందుకూరు ఎంపీడీవో సరితకు బుధవారం నాడు మండల పరిధిలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ఆయన ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా ఎఫ్ టి ఏ పే స్కేల్ అలాగే ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు తోపాటు 4779 సర్కులర్ ను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే పెంటయ్య, సభ్యులు బి రవి శేఖర్, రాజేందర్, ఎం రాములు, పి గణేష్, వై నరసింహ, ఎం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనలో విఫలమవుతోన్న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యేలు కూడా విశ్వాసం కోల్పోయిన దుస్థితి
- ఢిల్లీ దోస్తీ.. చెన్నై చెలిమి.. నామ్ కే వాస్తే.. గల్లీలో కుస్తీ
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



హైదరాబాద్ ఏప్రిల్ 16 (నగరనిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలమవుతోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా విశ్వాసం కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బుదవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి స్వయంగా చేసిన వ్యాఖ్యల ద్వారా ఆయన నిరాశ, నిస్పృహ స్పష్టంగా ప్రతిఫలించిందని తెలిపారు. కేబినెట్‌లో సమిష్టి బాధ్యత లేకుండా ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడడం, ముఖ్యమంత్రి తన అధికార పరిధిలోని నిర్ణయాలను కూడా అధిష్టానంపై నెట్టేసే తీరుతో వ్యవహరించడం, ఈ ప్రభుత్వం గందరగోళంలో, సంక్షోభంలో ఉన్నదన్న భావనకు బలం చేకూర్చుతోందని వివరించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా స్థితికి చేరుకోవడమే కాదు, శాంతిభద్రతలు, సంక్షేమం, పరిపాలన అన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయనడానికి.. తాజా రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని, ప్రభుత్వ పనుల పట్ల ఆసక్తి లేకుండా ఉన్నారని, అలాగే విపక్షాల విమర్శలకు తగిన సమాధానం ఇవ్వడం లేదని పేర్కొనడమంటే.. సీఎల్పీపై ఆయనకు ఉన్న అవిశ్వాసాన్ని స్పష్టంగా సూచిస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. ఎద్దేవా చేశారు. ఒక పార్టీ నేతగా మాత్రమే కాకుండా ముఖ్యమంత్రిగా కూడా తన నాయకత్వం పట్ల ఉన్న అనిశ్చితిని ఆయన మాటల ద్వారానే బయటపెట్టారన్నారు. కేబినెట్ అనేది "సమిష్టి బాధ్యత" పనిచేయాల్సిన వ్యవస్థ. కానీ ప్రస్తుతం ప్రభుత్వంలో ఆ సమిష్టి బాధ్యత అనేది కనిపించడం లేదని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ముఖ్యంగా హెచ్‌సీయూ (%ఎజఖ%)కు సంబంధించిన వ్యవహారంలో ఇది స్పష్టంగా కనపడిందని ప్రభాకర్ వెల్లడించారు. పార్టీ పేరు, ప్రతిష్టల కోసం బ్రహ్మాండంగా రైతుబంధుకు సంబంధించిన కార్యక్రమాన్ని అమలు చేశామని ఒకో మంత్రి, ఒకో సందర్భంలో, ఒక్కో రీతిలో మాట్లాడుతున్నారని.. దీని ఆధారంగా కూడా కేబినెట్‌లో కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ లేదని స్పష్టమవుతోందని విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం గందరగోళంలో ఉందని, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోందని చెబుతూనే... బీర్లు అమ్మాలి, భూములు అమ్మాలి, ఏఐ ద్వారా బూమ్ క్రియేట్ చేయాలి %-% అప్పుడే ప్రభుత్వ ఖజానా నిండేలా ఉందని కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ, వైఫల్య పాలనను ఎండగట్టారు.ఇక మంత్రివర్గ విస్తరణ విషయమై ముఖ్యమంత్రి %-% "అధిష్టానమే చూస్తోంది" అంటున్నారు. పీసీసీ నియామకాలు, కార్యవర్గ సభ్యుల ఎంపికతో పాటు, రాజకీయ, ప్రభుత్వ నియామకాలు కూడా అధిష్టానమే చూస్తోందని చెబుతున్నారు. ఇది రాజ్యాంగ సంక్షోభాన్ని, రాజకీయ సంక్షోభాన్ని సూచిస్తోంది.రాజ్యాంగంలోని వివిధ అధికరణల కింద తన విధిని నిర్వర్తించాల్సిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వ్యవహరించాలి.. కానీ ఆ విధులు కూడా జరగనివ్వడం లేదంటే %-% ముమ్మాటికీ ఇది రాజ్యాంగ సంక్షోభమేనని ఎన్.వి.ఎస్.ఎస్. తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా ఉండడం, ఖజానా దివాళా తీయడం, భూమి అమ్మితేనే పైసలు వస్తాయని భావిస్తూ పాలనను నడిపేందుకు చూడటం %-% ఇవన్నీ ఆర్థిక సంక్షోభానికి నిదర్శనాలని వివరించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తీవ్రంగా దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారాలు, ఆత్మహత్యల ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. సంక్షేమమే అసలు సంక్షోభంలో పడిపోయిందని.., ఏ పథకం అమలులోనూ నామమాత్రపు అమలుగానే కనపడుతోందని.. కేవలం పత్రికా ప్రకటనలు, ఆరంభశూరత్వానికే సరిపోతున్నాయని.. దీనిద్వారానే ప్రభుత్వ పనితీరు సంక్షోభంలో పడిపోయిందని స్పష్టమవుతోందని తేల్చిచెప్పారు. అందుకే ఈ అంశంపై గవర్నర్ ఖచ్చితంగా స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎన్.వి.ఎస్.ఎస్. అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ముఖ్యమైన పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన విషయాలపై 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' కమిటీని ఏర్పాటు చేయాలి. కానీ ప్రస్తుతం ఈ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీ %-% పవర్ కోసం ప్రయత్నిస్తూ, పవర్ కోసం ప్రాకులాడుతూ, పవర్ కోసమే కలిసి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఏఐసీసీ పరిశీలకురాలు మీనాక్షి నటరాజన్ ఒక రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని,. సమీక్షలు, అధికారిక సమీక్షలు, పార్టీ సమీక్షలు %-% ఇలా పలు సందర్భాల్లో ఆమె ప్రభుత్వం మీదే తప్పుబడినట్లుగా మాట్లాడారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తీసుకువస్తే నడిపించాల్సింది ముఖ్యమంత్రే. కానీ నడుస్తున్నది ముఖ్యమంత్రి కాదు అని ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. ఢిల్లీ కనుసన్నల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న అభిప్రాయం రోజురోజుకు బలపడుతోందని అభిప్రాయపడ్డారు.

### ఢిల్లీ దోస్తీ.. చెన్నై చెలిమి.. నామ్ కే వాస్తే.. గల్లీలో కుస్తీ :

గత 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రతి అక్రమ, అవినీతి కేసుల్లో విచారణ సంఘాలు మూడడుగులు ముందుకు, ఆరడుగులు వెనక్కి నడుస్తున్నాయంటూ ఎద్దేవా చేశారు. కారణం ఢిల్లీ దోస్తీ.. చెన్నై చెలిమి.. నామ్ కే వాస్తే.. గల్లీలో కుస్తీ. ఇదే బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య నడుస్తున్న వ్యవహారమంటూ అభివర్ణించారు.రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ దృశ్యం కనిపించింది. త్వరలో జరగబోయే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోందని ఎన్.వి.ఎస్.ఎస్. తెలిపారు. అనేకసార్లు విదేశీ పర్యటనలు చేస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నామంటున్నామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నప్పటికీ.. అయితే రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎన్ని పరిశ్రమలు వచ్చాయి? ఎన్ని వనరులు సమకూర్చుకోగలిగారు? అనే విషయాలను అధ్యయనం చేస్తే చివరికి భూములు అమ్మాలి, బీర్లు అమ్మాలి వాటితోనే ఖజానా నింపాలి అన్న నిర్ణయమే కనిపిస్తోందంటూ ప్రభుత్వ అసమర్థతపై మండిపడ్డారు.త్వరలో జరగబోయే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న కార్పొరేటర్లు తమ అంతరాత్మ ప్రకారం ఓటు వేయాలని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కోరారు. ఎంఐఎంను మట్టుబెట్టాలన్నా, ఓడించాలంటే ఇదే అసలైన సమయమంటూ పిలుపునిచ్చారు.

# అకాల వర్షానికి నేలకొరిగిన బొప్పాయి తోట



- అకాల వర్షానికి భారీగా బొప్పాయి పంట నష్టం
- ఎలాగైనా ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

మహేశ్వరం ఎప్రిల్ 16 (నగరనిజం) :మహేశ్వరం మండలంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి బొప్పాయి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మహేశ్వరం మండల పరిధిలోని మన్ సాన్ పల్లి గ్రామంలో 20 ఎకరాలకు పైగా రైతులు బొప్పాయి తోట వేశారు. పంట చేతికొచ్చే సమయంలో భారీ వర్షానికి పూర్తిగా నేలకొరిగి కాపు పూర్తిగా నేలమట్టం అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో తీవ్ర నష్టం మిగిల్చిందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వం ఎలాగైనా అకాల వర్షానికి దెబ్బతిన్న పంటకు నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు మల్లారెడ్డి మాధవరెడ్డి సురేందర్ రెడ్డి సోమిరెడ్డి దస్రు నాయక్, తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వ చౌకధర దుకాణంను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నగర నిజం :చౌక ధర దుకాణం ను ఆకస్మిక తనికి చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

బుధవారము వికారాబాద్ జిల్లా, పూడూర్ మండలం గొంగు పల్లి గ్రామం నందు అదనపు కలెక్టర్ రేషన్ షాప్ ను తనిఖీ చేసి సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన, రుచి కరమైన ఆహారాన్ని అందించడం లోబాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఎలాంటి ఆర్థిక బారం లేకుండా సన్న బియ్యం అందజేయాలని ఈ సందర్భంగా అన్నారు. తదుపరి గ్రామం లోని కార్డు దారులతో సన్న బియ్యం పంపిణి పై ప్రజలతో మాట్లాడి సన్న బియ్యము ఎలా ఉన్నాయి, సన్న బియ్యం ప్రోగ్రాం మంచిగా ఉందా అని పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం పంపిణి చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగము చేసుకోవాలన్నారు. అందుకు కార్డు దారులు స్పందిస్తూ సన్న బియ్యం మంచిగా ఉన్నాయీ, ఇదే విధంగా ప్రతి నెల ఇవ్వాలని గ్రామస్తులు కోరగా , ప్రతి నెల సన్న బియ్యం పంపిణి జరుగుతుందని, రేషన్ షాపు డీలర్ సకాలంలో రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణి చేయాలనీఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వాసు చంద్ర, డి సి ఎస్ ఓ మోహన్ బాబు ,తదితరలు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది.... సోకు రాష్ట్రానిదా - బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్

- సన్న బియ్యం పథకం అమలు ప్రచారంపై పరమేష్ గౌడ్ మండిపాటు
- రేషన్ దుకాణాల వద్ద రాష్ట్ర ప్రభుత్వ దుష్ప్రచారాన్ని తిప్పికొడతామన్న కొండా పరమేష్ గౌడ్
- రేషన్ షాపుల వద్ద కేంద్రం, రాష్ట్రం వాటా ఎంతో తెలియజేస్తూ ఫ్లెక్సీలు పోస్టర్లు, వేస్తామన్న కొండా



రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ పథకంగా ప్రచారం చేసుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ శంషాబాద్ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ మండిపడ్డారు. సన్న బియ్యం పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వ వాటా, కేంద్ర ప్రభుత్వ వాటా ఎంతో ప్రకటించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని ఆయన సవాల్ విసిరారు. మరోవైపు రేపటినుండి శంషాబాద్ పరిధిలోని రేషన్ దుకాణాల వద్ద సన్న బియ్యం పథకం అమలు లో కేంద్రం,రాష్ట్రం వాటాలు ఎంతో తాము బట్ట బయలు చేస్తామని ఆయన ప్రకటించారు. బుధవారం నాడు శంషాబాద్ పరిధిలోని తొండుపల్లిలో మీడియాతో మాట్లాడిన బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్... సన్న బియ్యం పథకం కేవలం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవానికి పేదవాడికి రెండు పూటలా కడుపునిండా భోజనం పెట్టాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం కిలోకు 40 రూపాయలు ఖర్చు చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం వాటాగా కేవలం 10 రూపాయలు ఖర్చు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. రేషన్ షాపుల వద్ద సన్న బియ్యం పథకం అమలుకు సంబంధించి కేంద్రం, రాష్ట్రం వాటాలు ఎంతో పట్టిక బోర్డులో స్పష్టం చేయాల్సి ఉందన్నారు. అయితే ఇందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకం కేవలం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంగా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కొండా పరమేష్ గౌడ్ విమర్శించారు. ఈ విషయంలో ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు త్వరలోనే కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వాటా, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేస్తూ శంషాబాద్ పరిధిలోని వివిధ రేషన్ డీలర్ షాపుల వద్ద పోస్టర్లు, ఫ్లెక్సీలు వేయనున్నట్లు పరమేష్ గౌడ్ తెలిపారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తమవిగా చెప్పుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ తరుణంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలనే లక్ష్యంతో రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు, పోస్టర్లు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సన్న బియ్యం పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయిస్తున్నందున ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని కొండా పరమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# షేక్‌పేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మధుకర్‌రావుకి బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్



హైదరాబాద్ / నగరనిజం : షేక్ పేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మధుకర్ రావు కి ప్రతిష్టాత్మక బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్ దక్కింది. టైమ్ టు గ్రో ఇన్ అసోసియేషన్ విత్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రాడిసన్ హోటల్లో 26వ ఎడ్యుకేషనల్ సమ్మిట్ 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మధుకర్ రావుకు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్ అందించారు. విద్యార్థుల గొప్ప భవిత కోసం, వారి సమగ్రాభివృద్ధి కోసం ప్రిన్సిపల్ మధుకర్ రావు చేస్తున్న కృషిని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ప్రశంసించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఛైర్మన్ ఎం.ఎం. షరీఫ్, ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్ మధుకర్ రావుకు తమ అభినందనలు తెలియజేశారు. తమ విద్యాసంస్థలో ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న మధుకర్ రావుకు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డ్ దక్కడం గర్వంగా ఉందని వారు తెలియజేశారు. తమ మేనేజ్ మెంట్ ఇస్తున్న సపోర్ట్ , పేరెంట్స్ సహకారం వల్లే తాను ఈ అవార్డ్ అందుకోగలిగానని ప్రిన్సిపల్ మధుకర్ రావు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# చైల్డ్ కేర్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నగరనిజం : వికారాబాద్ జిల్లాలో సెమీ అర్బన్ జిల్లా నివేదిక కమిటీ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వామి వివేకానంద స్కూల్ అఫ్ ఎక్సలేన్సు (బాలుర )వికారాబాద్ మండలం ధన్నారం నందుగల చైల్డ్ కేర్ వసతి గృహం మరియు స్కూల్ ను తనిఖి చేయడము జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధవారము జిల్లా శిశు సంక్షేమ అధికారి జయసుధ లతో కలిసి స్వామి వివేకానంద స్కూల్ అఫ్ ఎక్సలేన్సు (బాలుర)వసతి గృహం మరియు స్కూల్ ను సందర్శించి రికార్డ్స్ ను పరిశీలించారు. దార్మెంటరి , వాష్ రూంలను పరిశీలించి, సెక్యూరిటీ , పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా, మెనూ ప్రకారము భోజనం పెడుతున్నారా, పూర్తి వివరాలు సంబంధిత వార్డెన్ లతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మేను ప్రకారము వారికి ఆహారం అందించాలని, ప్రతినెల పిల్లలకు హెల్త్ చెకప్ చేయించాలని, అదేవిధంగా రికార్డ్స్ మెయింటెనెన్స్ చేయాలనీ సంబంధిత వార్డెన్ లకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి డబ్ల్యు సి మెంబర్లు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది

- అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు దొమ్మాటి శివకుమార్



నగర నిజం, హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ షెడ్యూల్ కులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 2025 సం ", మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా,దొమ్మాటి శివకుమార్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, దళిత జాతి కోసం కృషి చేస్తున్న వారికి దళిత రత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు అందుకున్న దొమ్మాటి శివకుమార్ మాట్లాడుతూ,తనకు దళిత రత్న అవార్డు రావడంపై తనపై మరింత బాధ్యత పెరిగిందని, దళిత జాతిని చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేస్తానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా గురుకులాలలో నాణ్యమైన విద్య, దళితుల పరంపోగు, ఇనాం భూములకు శాశ్వత పట్టాలు, అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకై, 2009 విద్య హక్కు చట్టం అమలుకై, ఎస్సీ లో ఉండే 59 కులాలకు జనాభా దమాష ప్రకారం ఎవరి వాటా వారికి రావాలని, దళిత సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం, ఎం.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడి నుండి, తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా నేటి వరకు దళిత జాతిని చైతన్యం చేయడంలో, ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలు చేశామని చెప్పారు. మరి అదే విధంగా తెలంగాణ దండోరా సంఘంలో మీసాల రామన్న నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న తనతో పాటు మరో 6 మందికి దళిత రత్న అవార్డులు రావడం జరిగిందని తెలిపారు. దళిత రత్న అవార్డులకు ఎంపిక చేసి, తమకు అవార్డు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మహనీయుల జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, చెరుకు రామచందర్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న, తనకు సహకరించిన దళిత సంఘాల నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.


# మోడి ప్రతీకార రాజకీయాలకు నిదర్శనం

- ఈడీ చార్జిషీట్ లో సోనియా, రాహుల్ గాంధీల పేర్లు చేర్చడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



ఖమ్మం: ఏప్రిల్ 16, ( నగర నిజం ప్రతినిధి ): ఖమ్మం నగరంలోని జీఎస్టీ కార్యాలయం ఎదురుగా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ మరియు రాహుల్ గాంధీ పై ఈడి చార్జిషీట్ దాఖలు చేయడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ సోనియా రాహుల్ పేర్లను చార్జీషీట్ లో చేర్చడం ముమ్మాటికి ప్రతీకారమే అని మండిపడ్డారు.. ఆస్తుల్ని జప్తు చేయడం చట్టబద్ధ పాలన ముసుగులో ప్రభుత్వ ప్రయోజిత నేరం అని అన్నారు.. కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ పోరాడుతున్నందువల్లే తప్పుడు కేసులు బనాయించి ఆయన నోరునొక్కేయాలని చూస్తున్నారని అన్నారు.. కేంద్ర ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ప్రతిపక్షాలపై ఇది నేరుగా చేస్తున్న దాడిగా అభివర్ణించారు.. ప్రతి కార్ రాజకీయాలకు ఇది పరాకాష్ట అని అన్నారు.. ప్రధాని,హోం మంత్రి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని అందుకే ప్రజల దృష్టిని మళ్ళించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు..

# వివాహ వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం: ఏప్రిల్ 16, ( నగర నిజాం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో ఆవుల ఉపేందర్-సుజాత కుమారుని వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని నూతన వధూవరులు వంశీ-తిరపతమ్మ ను ఆశీర్వదించారు..**

# నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి బియ్యం ,నిత్యావసర సరుకులు అందించించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: ఏప్రిల్ 16, ( నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ టేకుచెట్ల బజార్ కి చెందిన నిరుపేద ఆటో డ్రైవర్ ఎల్లావుల.సాంబా కుటుంబం పరిస్థితి బాగోలేదని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా అర క్వింటా బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేసిన భూక్యా.సురేష్ నాయక్.అలాగే తన ఇద్దరు కుమార్తెలు మరియు కుమారుడిని చదివించడానికి ఆర్థిక స్థోమత బాగోలేదు అనగా చదువు కు తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ఏళ్ల వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శివ, సురేందర్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోనగండ్ల అనురాధ కు నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.






ఖమ్మం: ఏప్రిల్ 16, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రములో పోనగండ్ల నాగిరెడ్డి,10టీవి రిపోర్టర్ శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి పోనగండ్ల అనురాధ భౌతిక కాయానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కామ్రేడ్ యెర్ర శ్రీకాంత్ కి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



ఖమ్మం: ఏప్రిల్ 16, ( నగర నిజం ప్రతినిధి ):ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన యెర్ర శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కామ్రేడ్ శ్రీకాంత్ సీపీఎం పార్టీకి చెందిన ప్రముఖ నాయకులుగా, ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతూ, కమ్యూనిస్ట్ ఉద్యమం పట్ల, కార్మికవర్గ పోరాటాల పట్ల వారు జీవితాంతం చూపిన నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. వారి మరణం సిపిఎం పార్టీకి మరియు సమాజానికి తీరని లోటు అని తాతా మధు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, నాయకులు ఇంటూరి శేఖర్, మల్లిదు వెంకన్న, ధనాల శ్రీకాంత్, రవి నాయక్, ముక్కాల రాజేష్, లెనిన్ చౌదరి, మాటేటి కిరణ్, యెర్ర అప్పారావు, ఎర్ర మల్లికార్జున్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.


నగరనిజం

17 గురువారం,ఏప్రిల్,2025

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

- పరిగి నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- దశలవారీగా సమస్యల పరిష్కారం చేస్తాం
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కలెక్టర్
- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






వికారాబాద్ జిల్లా ప్రతినిది ఏప్రిల్ 16 నగర నిజం :వికారాబాద్ జిల్లా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు.పరిగి నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్తాం, దశలవారీగా సమస్యల పరిష్కారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇండ్ల ను పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం ఆయన పరిగి శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డిలతో కలిసి పరిగి నియోజకవర్గం సుల్తాన్ పూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.అంతేకాక పరిగి మండల తహసీల్దారు కార్యాలయంలో ప్రజల నుండి పలు విజ్ఞాపనలను స్వీకరించారు. పరిగి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని సమస్యలన్నింటిని ప్రభుత్వానికి నివేదిస్తామని వారు తెలిపారు. ముఖ్యంగా పరిగి నియోజకవర్గ సమస్యలను తశలవారీగా పరిష్కరించేందుకు శాసనసభ్యులు రామ మోహన్ రెడ్డి సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలిసి తహసిల్దారు కార్యాలయ ఆవరణలో ఉన్న 100 సంవత్సరాల పైబడిన పురాతన భవనాలను పరిశీలించారు. వీటి స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి లేదా ప్రభుత్వ ఆస్తుల సక్రమ వినియోగానికి చర్యలు తీసుకున్నందుకు పూర్తి వివరాలతో సర్వే నంబర్ మ్యాపులతో కూడిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా బి సి వసతి గృహాన్ని పరిశీలించి, బియ్యము నాణ్యత ను పరిశీలించారు .మెనూ ప్రాకారమ భోజనం పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరము ఎం పి డి ఓ కార్యాలయ ఆవరణలో ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ ను , మరియు నిర్మాణం లో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సందర్శించారు. బెష్ మెంట్ నిర్మాణానికై ఒక లక్ష రూపాయల చెక్కును ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గం మాల లక్ష్మిఅందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్టింగ్ చైర్మెన్ పరుశు రామ్ రెడ్డి, తహసిల్దార్ ఆనందరావు,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య,సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు కండ్లను సంరక్షించుకోవాలి

- విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ
- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వై. వెంకట రావణ



వికారాబాద్ జిల్లా ప్రతినిది ఏప్రిల్ 16 నగర నిజం : ప్రతి ఒక్కరూ కండ్లను సంరక్షించుకోవాలని జిల్లా వైద్య అధికారి వెంకట రావణ అన్నారు. బుధవారం నాడు పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ వై. వెంకటరమణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ ఐ స్క్రీనింగ్ లో భాగంగా బడి పిల్లలకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలో 69,201 బడి పిల్లలకు కంటి పరీక్షలు చేయడం జరిగిందన్నారు.వారిలోబాలురు 32084,బాలికలు 37117 వారిలో 55 మంది పిల్లలకు శాస్త్ర చికిత్స నిమిత్తమై హైదరాబాద్ హాస్పిటల్ కు పంపడం జరిగిందని వారిలో 3088 కంటి అద్దాలను సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు వారి కంటిని సంరక్షించుకోవాలని ప్రతి సంవత్సరము కంటి పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని, స్వచ్ఛమైన నీటిని తీసుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జీవరాజ్, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ డెమో వి. శ్రీనివాసులు, పి ఎం ఓ ఓ స్వామినాథ్ మరియు ఆర్ బి ఎస్ కే బృందము సభ్యులు పాల్గొన్నారు.

# 10:30 గడుస్తున్నప్పటికీ సమయపాలన పాటించని తూప్రాన్ వ్యవసాయ అధికారి గంగుమలు.



మెదక్ బ్యూరో /నగర నిజం: తూప్రాన్: వివరాల్లోకి వెళ్తే బుధవారం మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూంలో వద్ద వ్యవసాయ కార్యాలయం రైతు వేదిక దగ్గరికి 10:30 సమయానికి వెళ్ళగా కార్యాలయానికి తాళం మీడియా కంటికి చిక్కింది. కిందిస్థాయి ఉద్యోగస్తులు సమయానికి రావడం జరిగిందని, కానీ మండల వ్యవసాయ అధికారి గంగుమలు రాకపోవడంపై రైతులు, ప్రజల సంఘాలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఉద్యోగస్తులతో కార్యాలయాన్ని నడిపిస్తున్నాడని వ్యవసాయ అధికారి మండలంలో కనిపించడం లేదని పలువురు రైతులు, ప్రజా సంఘాలు మీడియాతో తెలిపారు. సమయపాలన పాటించని ఉద్యోగి ఇమ్మాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని అనడం చాలా విడ్డూరంగా ఉందని పలువురు ప్రజా సంఘాలు మీడియాతో వాపోయాయి. ఇప్పటికైనా రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి రైతుల సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని , లేదంటే కలెక్టర్ ,మంత్రి దృష్టికి తీసుకెళ్తామని పలువురు రైతులు ప్రజాసంఘాలు మీడియాతో వాపోయాయి. వివరణ కొరకు వ్యవసాయ అధికారికి ఫోన్ చేయగా మొబైల్ అందుబాటులో రాలేదు.

# పెంజర్ల గ్రామంలో అనంత పద్మనాభ స్వామి దేవాలయం అభివృద్ధి రెండవసారి కమిటీ చైర్మన్ గా బెజవాడ అనిత రెడ్డి ప్రమాణ స్వీకారం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి శంకర్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 16 నగర నిజం కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలో గల అనంత పద్మనాభ స్వామి దేవాలయం నూతన కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి లతో కలిసి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.అనిత రెడ్డి,దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు పద్మా రెడ్డి, కె రమేష్,డి రమేష్,పి శంకర్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కొంకళ్ల చెన్నయ్య, రఘు నాయక్,బాబర్ అలీ ఖాన్, బాలరాజు గౌడ్,చల్ల శ్రీకాంత్ రెడ్డి,ఇబ్రహీం, హరినాద్ రెడ్డి, జాం గారి రవి, జంగ నర్సింహులు, చంద్రపల్ రెడ్డి, తుపాకుల శేఖర్, ముబారక్, ఖదీర్,అనిల్ రాయికల్ శ్రీనివాస్, బుడ్డ నర్సింహ అంబటి ప్రభాకర్, యెన్నం శ్రీధర్ రెడ్డి,కొమ్ము కృష్ణ అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్ష సమావేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నగర నిజం : తెలంగాణ దేవదాయ శాఖఉన్నతాధికారులతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అంశాలపై సుదీర్ఘంగా చర్చ చేశారు. పలు కీలక అంశాలపై మంత్రి సమగ్ర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.దేవాదాయ శాఖ భూములు న్యాయ సంబంధిత వివాదాల్లో ఉన్న వాటి వివరాలు మంత్రి అడగ్గా... ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులు వివరాలు అందజేశారు.కోర్టు కేసుల్లో ఉన్నవాటికి పరిష్కారం దిశగా ముందుకు వెళ్ళాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు సంబంధించిన అంశంపై ఒక దఫా మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోని సేవలను డిజిటలైజ్ చేసేందుకు సంబంధించిన అంశాలపై అధికారుల నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సాంకేతికత ఉపయోగించుకోని దేవాలయాల్లో సేవలను పారదర్శకంగా ఎలా చేయాలన్న దానిపై సుదీర్ఘంగా మంత్రి అధికారులను కసరత్తు చేయాలని ఆదేశం ఇచ్చారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కృష్ణవేణి తదితర ఉన్నాధికారులు పాల్గొన్నారు.

# జై బాపూ..జై భీమ్.. జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర, ఘనంగా స్వాగతం పనికి సన్మానించిన మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు, మాజీ ఉపసర్పంచ్ బాల్ శివ రెడ్డి,





షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 16 నగర నిజం దేశంలో..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని షాద్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెర్ర సాయిలు, ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపర్చడానికి కుట్రలు చేస్తుం దని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, క్వింటాలు ధాన్యానికి 500రూపాయల చొప్పున బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల లో సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.కేంద్రంలో బీజేపీ రాజ్యాంగాన్ని బలహీనపర్చి ప్రజల హక్కులను కాలరాసేందుకు కుట్ర పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార అహంకారంతో అమిత్ షా అంబేద్కర్ ను విమర్శించారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగ మూల సూత్రాలకు భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ కుట్రను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ నియోజకవర్గ ఇన్చార్జి జైపాల్, జడ్పిటిసి మాజీ సభ్యుడు శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, షాద్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మల్లపురం మాజీ ఉపసర్పంచ్ బాల్ శివ రెడ్డి, బుడుగు విజయ్ కుమార, మల్లాపూర్ గ్రామ ప్రజలకు యువకులు మహిళలు కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా కోపరేటివ్ కేంద్ర బ్యాంక్ (హెచ్ డి సి సి బి) ప్రారంభోత్సవం

- త్వరలో తాండూరుకు మరో మూడు డీసీసీబీ బ్యాంకులు ప్రారంభిస్తాం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 17::::త్వరలో తాండూర్ కు మరో మూడు డీసీసీబీ బ్యాంకులు ప్రారంభించనున్న ట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో.. ది హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లక్ష్మీనారాయ ణపూర్ నూతన శాఖ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు.

- ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ....

గతంలో డీసీసీబీ బ్యాంకులు పట్టణాలకే పరిమితం అయ్యేవని.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మారుమూల గ్రామాల రైతులకు లబ్ది చేకూర్చాలని నాబార్డ్ వారిని సంప్రదించి, లక్ష్మీనారాయణపూర్ కు బ్యాంకు తీసుకురావడం జరిగిందని స్పష్టం చేశారు. తాండూరులో రైతుల డిమాండ్ మేరకు.. త్వరలో మండలానికి ఒకటి చొప్పున డీసీసీబీ బ్యాంకును ప్రారంభించే విధంగా కృషి చేస్తామన్నారు. బ్యాంకు సబ్సిడీ ద్వారా వ్యాపారాలు, వ్యవసాయ అభివృద్ధికి, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని.., ప్రైవేటు బ్యాంకులను సంప్రదించకుండా, డీసీసీబీ బ్యాంకులను రైతులు, ప్రజలు, వ్యాపారస్తులు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. అదేవిదంగా రైస్, దాల్ మిల్లులు నిర్మించుకునే వారికి సబ్సిడీ ఋణాలు అందిస్తామని ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, వీరేశం, తట్టేపల్లి సొసైటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, బషిరాబాద్ వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్య క్షులు అజయ్ ప్రసాద్, బషిరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, నాయకులు నర్సిరెడ్డి, కిరణ్, బస్వరాజు, డైరెక్టర్ కిషన్ నాయక్, మొగులప్ప, చంద్రశేఖర్, కాంగ్రె స్ నాయకులు, ప్రజాప్రతినిదులు, అధికారులు, బ్యాంకు మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరో అరుదైన ఘనత సాధించిన మూన్ వాకర్ వంశీకృష్ణ



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 17 : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన అంతర్జాతీయ వీఐపి, మూన్ వాకర్ వంశీ కృష్ణ మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకొనున్నారు. కళా రంగంలో తాను సాధించిన పలు అంతర్జాతీయ, జాతీయ రికార్డులకు గాను ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టీవీ లో వంశీ కృష్ణ యొక్క డాక్యుమెంటరీ ప్రసారం చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డాకుమెంటరీలో వంశీ బాల్యం, విద్యాభ్యాసం, జన్మదిన స్థలం తదితర విషయాలని ప్రసారం చేయనున్నారు. ఇలాంటి డాకుమెంటరీలు గతంలో పలువురు ప్రముఖ సినీ, రాజకీయ, కళా రంగాలలో రాణించిన వారివి పేర్కొనగా వంశీ కృష్ణ తన జీవిత అంశాలని డాకుమెంటరీ రూపంలో పొందు పరిచడడం విశేషం.ఈ సందర్భంగా పలువురు మూన్ వాకర్ వంశీ కృష్ణను అభినందించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పెయిన్ కిల్లర్స్ సహా 35 అనుమతి లేని మందులపై నిషేధం విధించిన కేంద్రం.. లిస్ట్‌లో ఉన్న ట్యాబ్లెట్స్ ఇవే



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 నగర నిజం :దేశంలో అనుమతి లేని మిక్స్‌డ్ మందులపై కఠినంగా వ్యవహరించేందుకు కేంద్ర ఆరోగ్య నియంత్రణ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. భారతదేశంలో ఔషధాల నియంత్రణ బాధ్యత వహిస్తున్న సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ అత్యవసరంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాన్ని జారీ చేసింది.అందులో 35 ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందుల ఉత్పత్తి, అమ్మకాలు, పంపిణీ నిలిపేయాలని సూచించింది.ఈ జాబితాలో పెయిన్ కిల్లర్స్, షుగర్ మందులు, రక్తపోటు నియంత్రణకు ఉపయోగించే మందులు, నరాల నొప్పికి ఉపయోగించే ఔషధాలు, సంతాన సాఫల్య మందులు, పోషకాలకు సంబంధించిన మందులు ఉన్నాయి. వీటిలో ఒకే ట్యాబ్లెట్‌లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ మందులను కలిపి తయారు చేసినట్లు అధికారులు గుర్తించారు. వీటికి సరైన శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. అటు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ ఔషధ అనుమతి ప్రక్రియను మళ్లీ సమీక్షించాలని, ఇకపై మిశ్రమ మందులకు అనుమతులు ఇవ్వడంలో మరింత జాగ్రత్త వహించాలని ఆదేశించింది.

**• ఇంతకీ అంటే ఏంటి?**

అనేది ఒక్కే మాత్రలో రెండు లేదా అంతకన్నా ఎక్కువ మందులను కలిపి తయారుచేసే ఔషధం. వీటిని కొంతమంది "కాక్‌టెయిల్ పిల్స్" అనే పేరుతో కూడా పిలుస్తారు. తక్కువ ఖర్చుతో త్వరగా ప్రభావం చూపుతాయనే కారణంతో వీటిని ఉపయోగిస్తుంటారు. కానీ శాస్త్రీయంగా వాటి ఫలితాలు మెరుగ్గా ఉంటాయని చెప్పలేమని అధికారులు చెబుతున్నారుఈ విషయమై భారత డ్రగ్ కంట్రోలర్ జనరల్ రాజీవ్ సింగ్ రఘువంశీ, రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల డ్రగ్ కంట్రోలర్లకు లేఖ రాశారు. ఇందులో 35 అనుమతి లేని ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ మందుల తయారీ, విక్రయాలు, పంపిణీ తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఈ మందులను కేంద్ర డ్రగ్ నియంత్రణ సంస్థ సురక్షత, ప్రభావిత పరీక్షలు చేయకుండానే కొంతకాలం క్రితం కొన్ని రాష్ట్రాలు అనుమతించాయి. తర్వాత వీటిని రద్దు చేయడం లేదా సంస్థలు స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నాయి.

**• ఈ మందులతో వచ్చే సమస్యలు ఏంటంటే.**

ఈ మిశ్రమ మందులకు శాస్త్రీయంగా సరైన ఆధారాలు లేకపోవడం వల్ల రోగుల ఆరోగ్యంపై హానికర ప్రభావాలు పడే అవకాశం ఉంది. ఈ మందులు తీవ్రమైన సైడ్ ఎఫెక్ట్స్‌కి కారణమవుతాయని డీసీజీఐ హెచ్చరించింది. దీన్ని ప్రజారోగ్యానికి తీవ్రమైన ప్రమాదంగా పేర్కొన్నారు.

**• లేఖలో ఏముంది?**

2024 ఏప్రిల్ 11న తేదీతో ఉన్న ఈ లేఖలో డీసీజీఐ ఈ వివరాలను పేర్కొంది. "కొన్ని మిశ్రమ మందులకు %చీణజు% రూల్స్ 2019 ప్రకారం అవసరమైన పరీక్షలు నిర్వహించకుండానే తయారీ, విక్రయానికి అనుమతులు ఇచ్చినట్లు గమనించాం. ఇది రోగుల భద్రతను ప్రమాదంలోకి నెట్టేలా ఉంటుంది." అని రాసుకొచ్చారు.

**• ఫార్మా కంపెనీల వాదన ఏంటంటే.?**

అయితే పలు రాష్ట్రాల్లో అనేక ఔషధాల కంపెనీలు తమకు స్థానిక డ్రగ్ లైసెన్సింగ్ అధికారుల నుంచి అనుమతులు లభించాయని చెబుతున్నాయి. తాము ఏ నియమాలను ఉల్లంఘించలేదని, అన్ని అనుమతులు లభించాకే మందులను తయారు చేశామని షోకాజ్ నోటీసుల సమయంలో కంపెనీలు సమాధానమిచ్చాయి.ఈ నేపథ్యంలోనే డీసీజీఐ కీలక ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని డ్రగ్ నియంత్రణ అధికారులంతా తమ అనుమతి ప్రక్రియను సమీక్షించి, డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం నిబంధనలకు కచ్చితంగా అనుగుణంగా వ్యవహరించాలని తేల్చి చెప్పింది.

# సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారాలని

**• క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన, పరిశుభ్రతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలు కావాలని దీనికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.**





మెదక్ బ్యూరో /నగర నిజం, బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లిలోని సమీకృత బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**• ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...**

జిల్లాలో ఉన్న 105 ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో శు భ్రతలో రాజీ పడకుండా నాణ్యతతో కూడిన నూతన మెనూ పగడ్బందీగా అమలవుతుందని, కౌడిపల్లి బాలికల వసతి గృహంలో మొన్న జరిగిన సంఘటన పై స్పందించడం జరిగిందన్నారు. అస్వస్థతకు గురైన బాలికలను వసతి గృహంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చికిత్సలు అందించడం జరిగిందని వివరించారు. , ఎవరికి ఎటువంటి అపాయం లేదని వివరించారు.ఈ సంఘటనపై కలెక్టర్ స్వయంగా వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది ప్రస్తుత సౌకర్యాలు పట్ల విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ స్వయంగా మొబైల్ నెంబర్ విద్యార్థినిలకు అందించి ఎటువంటి సమస్య ఉన్న తనకు కాల్ చేయాలని చెప్పడం జరిగింది. జిల్లాలో ఇకముందు సంక్షేమ పాఠశాలలు వసతిగృహాల్లో ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేటట్లు వార్డెన్లకు ఆదేశించడం జరిగిందన్నారు విద్యార్థినిలు అస్వస్థత సంఘటనపై దర్యాప్తు ముమ్మరం చేయడం జరిగిందని నివేదికల ఆధారంగా బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజాసేవ కర్తవ్యం గా ఉద్యోగులు తమ విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి , పిల్లలకు ఉన్నత విలువలతో కూడిన విద్యా బోధన, అందించాలని అధికారులు ఆదేశించారుఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# 27 గుంటలతో వారికి సంబంధం లేదు- కొలన్ రామ్ రెడ్డి

**• అదనంగా వారి ఆధీనంలో ఉన్న భూములు పంచితే 27 గుంటల భూమిని పంచుతానంటున్న రామ్ రెడ్డి**

**• తన మాదిరిగానే సోదరుల వద్ద కూడా అదనపు భూములు ఉన్నాయని రామ్ రెడ్డి ఆరోపణ**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో కొలను కుటుంబం మధ్యన తలెత్తున భూ వివాదం కొనసాగుతోంది. తన ఆధీనంలో ఉన్న 27 గుంటలతో తన సోదరులకు ఎలాంటి సంబంధం లేదని కొలన్ రాంరెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు తమ సోదరుల వద్ద రికార్డుల్లో లేని భూములను అందరికీ సమానంగా వచ్చితే తాను కూడా తన వద్ద అదనంగా ఉన్న భూములను పంచుతానని రామ్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు శంషాబాద్ లో మీడియాతో మాట్లాడిన రాంరెడ్డి.... తమ కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. తమ తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన 3.10 ఎకరాల భూమితో పాటు అదనంగా లభించిన 27 గుంటల భూమితో తమ కుటుంబ సభ్యులకు ఎవరికి ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. తన వద్ద అదనంగా ఉన్న భూమికి సంబంధించి తన వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. తన వద్ద అదనంగా ఉన్న 27 గుంటలకు సంబంధించి రేపటి రోజున హైడ్రా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నా నష్టపోయేది తానేనని రామ్ రెడ్డి వాపోయారు. నష్టపోయేది తాను అయినప్పుడు కుటుంబ సభ్యులకు భూమిని ఎలా పంచాలని ఆయన ప్రశ్నించారు. తనతో పాటుగా తన సోదరులు వేమారెడ్డి, రమణారెడ్డి వద్ద కూడా అదనంగా భూమి ఉందని, వేమారెడ్డి తో పాటు రమణారెడ్డి వద్ద అదనంగా ఉన్న భూములను అందరికీ పంచితే తాను కూడా తన వద్ద ఉన్న 27 గుంటల భూమిని అందరికీ సమానంగా పంచుతానని రామ్ రెడ్డి స్పష్టం చేశారు. తన సోదరులు ఉద్దేశ్య పూర్వకంగానే తన భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని రామ్ రెడ్డి మరోసారి ఆరోపించారు. తన తండ్రి ద్వారా సంక్రమించిన భూములను సోదరులు ఎప్పుడో అమ్మేసుకున్నారని, ఇప్పుడు భూముల రేట్లు పెరగడంతో తన భూములపై కన్ను వేసి వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన భూములను పంచుకున్న సందర్భంలో తన సోదరులు వద్దు బందులు నిర్ణయించారని ఆయన గుర్తు చేశారు. మరోవైపు తాను తన సోదరుడు దివంగత కృష్ణారెడ్డి కుటుంబానికి సంబంధించిన 10 గుంటల భూమిని కబ్జా చేసినట్లుగా కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలను రామ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

# టోల్ బూత్ సిబ్బంది వీపులు పగలగొట్టిన జూనియర్ అసిస్టెంట్

**• టోల్ ఫీజు అడిగిన పాపానికి సిబ్బందిపై దాడికి పాల్పడ్డ జూనియర్ అసిస్టెంట్ హుస్సేన్ సిద్ధిఖీ**

**• రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఓఆర్ఆర్ సిబ్బంది**

**• హుస్సేన్ సిద్ధిఖీ తో పాటు మరికొందరు పై కేసు నమోదు చేసిన పోలీసులు**


**• రాజేంద్రనగర్ పరిధిలోని హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఘటన**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 16(నగరనిజం ప్రతినిధి):అతను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగి... ఇతరులు ఎవరైనా తప్పు చేస్తే చేసిన తప్పులను వేలెత్తి చూపాల్సిన బాధ్యత అతనిది. బట్ తాను ఒక బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగిననే విషయాన్ని మర్చిపోయిన ఆ కంత్రి... కల్లు తాగిన కోతిలా రెచ్చిపోయాడు. నన్నే టోల్ ఫీజు అడుగుతారా అంటూ వీధి రౌడీలా రెచ్చిపోయాడు. టోల్ ఫీజు చెల్లించమని అడిగిన పాపానికి ఔటర్ రింగ్ రోడ్డు సిబ్బంది వీపులు వాసేలా చితక్కొట్టాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడి తో పాటు అతనికి సహకరించి దాడికి పాల్పడ్డ మరికొందరిపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కలకలం రేపిన ఈ ఘటన బుధవారం నాడు రాజేంద్రనగర్ పరిధిలోని హిమాయత్ సాగర్ ఎగ్జిట్ నెంబర్ 17 వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.... హుస్సేన్ సిద్ధిఖీ అనే వ్యక్తి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు బుధవారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి (ఏపీ 22, ఏ ఎం 2277 నంబరు గల) కారులోగచ్చిబౌలి వైపు నుండి రాజేంద్రనగర్ కు బయలుదేరాడు. ఈ మేరకు రాజేంద్రనగర్ ఎగ్జిట్ నెంబర్ 17 వద్ద రాజేంద్రనగర్ వైపు వెళ్లడానికి కిందకు దిగాడు. అయితే టోల్ ఫీజు చెల్లించాలని డ్యూటీలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్ సిబ్బంది హుస్సేన్ సిద్ధిఖీ ని డబ్బులు అడిగారు. నేను కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ను, నన్నే టోల్ డబ్బులు అడుగుతావా అంటూ రెచ్చిపోయిన సిద్ధిఖీ.... సిబ్బందిపై ఊగిపోయాడు.అంతటితో ఆగకుండా కల్లు తాగిన కోతిలా గంతులేస్తూ బండ బూతులతో రెచ్చిపోయాడు. కుటుంబ సభ్యులతో కలిసి ఔటర్ సిబ్బందిపై దాడికి పాల్పడ్డాడు. దీంతో హిమాయత్ సాగర్ ఎగ్జిట్ నెంబర్ 17 వద్ద ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మేరకు బాధితులు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఔటర్ రింగ్ రోడ్డు సిబ్బందిపై దాడికి పాల్పడ్డ జూనియర్ అసిస్టెంట్ హుస్సేన్ సిద్ధిఖీ తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు సాగిస్తున్నారు.

# జై బాపూ..జై భీమ్.. జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర, ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించిన మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు, మాజీ ఉపసర్పంచ్ బాల్ శివ రెడ్డి,



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 16 నగర నిజం దేశంలో..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని షాద్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కొత్తూరు మండల పరిధిలోని మక్తగూడ మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా మల్లాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు, ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపర్చడానికి కుట్రలు చేస్తుం దని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, క్వింటాలు ధాన్యానికి 500రూపాయల చొప్పున బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల లో సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.కేంద్రంలో బీజేపీ రాజ్యాంగాన్ని బలహీనపర్చి ప్రజల హక్కులను కాలరాసేందుకు కుట్ర పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార అహంకారంతో అమిత్ షా అంబేద్కర్ ను విమర్శించారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగ మూల సూత్రాలకు భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, షాద్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మల్లపురం మాజీ ఉపసర్పంచ్ బాల్ శివ రెడ్డి, బుడుగు విజయ్ కుమార, గూడూరు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, మల్లేష్, రాజు, శ్రీరాముల యాదవ్, మల్లాపూర్ గ్రామ ప్రజలకు యువకులు మహిళలు కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిటీ ఆధ్వర్యంలో... మెగా వైద్య శిబిరం

**• ప్రారంభించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత అంక్షారెడ్డి**

**• పెద్ద ఎత్తున వైద్య సేవలు పొందిన రోగులు**

**• ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ**





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఏప్రిల్,16,(నగర నిజం):గజ్వేల్ పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ తోపాటు ప్రజ్ఞాపూర్, సంగాపూర్, సంగుపల్లి, క్యాసారం, ముట్రాజ్ పల్లి తదితర ప్రాంతాలకు చెందిన వేయి మందికి పైగా రోగులు వైద్య సేవలు పొందారు. కాగా మొదటగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుండగా, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సాహితి, డాక్టర్ అనిమిషా, డాక్టర్ అమూల్య, డాక్టర్ రిషిత, డాక్టర్ హర్ష, డాక్టర్ సంతోష్, డాక్టర్ దీక్షిత, డాక్టర్ అఖిలేష్, డాక్టర్ డేనియల్, డాక్టర్ నవ్య, డాక్టర్ డింపుల్ తదితరులు గుండె, చెవి, ముక్కు, గొంతు, కీళ్ల నొప్పులు, చర్మ, దంత, నరాలు, సాధారణ, తదితర వ్యాధులకు సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేతలు సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నేతలు రమేష్ గౌడ్, సుఖేందర్ రెడ్డి, నంగునూరి సత్యనారాయణ, గుంటుకు శ్రీనివాస్, కర్ణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, అజ్గర్ , అంజాద్, బాబురావు, అజహర్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా వైద్య సేవలు అందించిన మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.

# వచ్చే నెల మే 7వ తేదీన జరిగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొనండి



బడంగ్పేట్ /నగర నిజం : రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రెసిడెంట్ గందె సురేష్, జనరల్ సెక్రటరీబిల్లకంటి కిరణ్ కుమార్,ట్రెజరర్ వనపర్తి భద్రినాత్,మహిళ విభాగ్ ప్రెసిడెంట్ దుద్దెల్ల రమాదేవి,జనరల్ సెక్రటరీ కొండూరు రాధిక, ట్రెజరర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కర్మన్ఘాట్ లోని ఇంద్ర నాగేంద్ర థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ లక్ష్మీ ఏసీ ఫంక్షన్ హాల్ లో వచ్చేనెల మే 7వ తేదీన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా మహిళ విభాగ్ ప్రెసిడెంట్ దుద్దెల్ల రమాదేవి మాట్లాడుతూ వచ్చేనెల మే 7వ తేదీన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు జరగనున్నాయని, కావున ఈ ఉత్సవాలకు ఆర్యవైశ్య బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఆరోజు ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుండి విశిష్టమైన పూజలు ఉంటాయని లక్కీ డ్రా బహుమతులు ఇవ్వబడతాయని కావున అందరూ ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. కుంకుమార్చన రిజిస్ట్రేషన్ కొరకు తన నెంబర్ **9394834373 కు సంప్రదిస్తే ఉచితంగా కిట్లు ఇస్తామని అలాగే పూజకు సంబంధించిన కిట్లు కూడా ఇవ్వబడతాయని అన్నారు.**

